శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## వ్యాళివాహనంపై ఆత్మారామస్వామి



**సంగం జూన్ 1 ప్రభాతవార్త** అన్నారెడ్డిపాళెంలో జరుగుతున్న శ్రీ సీతా లక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా వ్యాళివాహన ఉత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. పెద్ద ఎత్తున బాణా సంచిని కాలుస్తు గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కామాబత్తిన మల్లయ్య సన్స్, కామాబత్తిన వెంకటేశ్వర్లు, కామాబత్తిన పెద్ద వెంకయ్య, కామాబత్తిన వెంకటశేషయ్య, కామాబత్తిన పెంచలయ్య, కీర్తిశేషులు పబ్బు సాంబయ్య, పబ్బు హజరత్తయ్య, చిరందాసు వెంకటేశ్వర్లు, ఉభయకర్తలుగా వ్యవహారించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారిని దర్శించుకొని పరవశించారు. బ్రాహ్మణకాకవారిచే కోలాట ప్రద్శన నిర్వహించారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే భారీ జరిమానాలు



**నెల్లూరు కార్పొరేషన్, జూన్1, ప్రభాతవార్త** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే భారీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా స్థానిక మాగుంట లేఅవుట్ లోని వివిధ ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తున్న ఫ్లోర్ పాయింట్లను గుర్తించిన కమిషనర్ బాధ్యులైన వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. నెల్లూరు హబ్ ప్రాంతంలోని కొంతమంది షాపుల నిర్వహకులు బహిరంగంగా చెత్తను వేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి నోటీసులు, భారీ జరిమానాలు విధించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం దర్గామిట్టలోని ప్రధాన మార్గంవెంబడి ఉన్న వైన్‌షాపు, లస్సీ షాపుల నుంచి పెద్ద మొత్తంలో సింగిల్ యూజన్ ప్లాస్టిక్ రోడ్లపై చేరుతూ, డ్రైను కాలువలను బ్లాక్ చేస్తున్నాయని కమిషనర్ గుర్తించారు. ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలు సంయుక్తంగా డ్రైను కాలువ పూడికతీత పనులను చేపట్టి, సంబంధిత షాపుల నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, శానిటరీ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడలేదని కళుగోళమ్మ దగ్గర ఎమెల్యే కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయాలి



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త** అవినీతి, దోపిడీలకు పాల్పడలేదని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కావలి గ్రామదేవత కళుగోళ శాంభవి ఆలయంలో ప్రమాణం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అవినీతిపై బిజెపి ఆధ్వర్యంలో ప్రజా చార్జ్‌షీట్ ర్యాలీని గురువారం నిర్వహించారు. కావలి పట్టణ ఐదులాంతర్ల సెంటర్ నుంచి కావలి ఆర్డీవో కార్యాలయం వరకు బిజెపి నేతలు నిరసన నినాదాల ప్రదర్శన చేపట్టారు. ఆర్డీవో కార్యాలయంలో కావలి ఎమ్మెల్యే అవినీతి బాగోతంపై విచారణ జరపాలని ప్రజా చార్జ్‌షీట్ నివేదికను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ తనదైన శైలిలో ఎమ్మెల్యేపై విమర్శనాస్త్రాల్ని సంధించారు. వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారన్నారు. మట్టి మాఫియా, గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా, భూమాఫియా ఇలా అన్ని రూపాలలో అవినీతి రాజ్యాన్ని ఈ నియోజకవర్గంలో నెలకొల్పారన్నారు. అవినీతిని ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై దురుసుగా మాట్లాడటం మంచిపద్ధతి కాదన్నారు. విచక్షణ కోల్పోయి ఇష్టానుసారంగా అసభ్యకరంగా ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కావలి ప్రాంతంలో జరిగే భూకుంభకోణాలు, జగనన్న లేఅవుట్‌లో భారీ అవినీతి, మున్సిపాల్టీలలో జరిగే అవినీతి అక్రమాలు, అక్రమ లేఅవుట్‌లో ప్రభుత్వ భూములు కబ్జా చేసి కోట్లు గడిస్తున్నారన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్‌లో విద్యుత్‌ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఇలా అనేక అంశాలలో ఆధారాలతో సహా ఎమ్మెల్యేపై చార్జ్‌షీట్‌ను దాఖలు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అవినీతిపై నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరికలు చేశారు. అవినీతి అధికారుల భరతం పడతామన్నారు. ఎమ్మెల్యే అవినీతి, పేదలపై దాడుల్ని పోరాటాల ద్వారా ఎదుర్కొంటామని భరత్‌కుమార్ యాదవ్ హెచ్చరికలు చేశారు.

**2 లక్షలకు ఎకరా కొని 50 లక్షలకు అమ్మారు...**

జగనన్న మెగా లేఅవుట్ కోసం మధ్యవర్తుల పేర్లతో ఎకరా 2 లక్షలకు కొనుగోలు చేసి పట్టుమని నెల రోజుల్లో ప్రభుత్వానికి ఎకరా 50 లక్షలు అమ్మిన ఘన చరిత్ర ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికే దక్కిందని భరత్ తెలిపారు. కొనుగోలు, అమ్మకాలు బాగోతం కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్లే సాక్ష్యం చెబుతాయని తెలిపారు. ఒక్క నెలలో 2 లక్షల నుంచి ఎకరా 50 లక్షలు ధర పలుకుతుందా ప్రజలు ఆలోచించాలని భరత్ కోరారు. ఈ భూ అవినీతి బాగోతంలో సంబంధించిన వారందరిపై చర్యలు వుంటాయని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల మాట్లాడుతూ రాష్ట్రం అవినీతిపరుల చేతుల్లో రాజ్యమేలుతుందన్నారు. ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో భూమాఫియా, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని దుయ్యబట్టారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోఎమ్మెల్యే అవినీతిపై నిరంతరం పోరాటం చేస్తామని ఆమె హెచ్చరికలు చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పరుసు వెంకటేశ్వర్లు, కావలి రూరల్ మండల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, బోగోలు మండల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, దగదర్తి మండల అధ్యక్షులు గోపిశెట్టి ప్రసాదు, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరావు యాదవ్, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, బిజెపి నేతలు కదిరి రంగారావు, ఉదయలక్ష్మి, అనిత, సన్నిగంటి శీనయ్య, పాతపాటి రంగారెడ్డి, కామాక్షమ్మ, తిరుపతిస్వామి, జీవ తదితరులు పాల్గొన్నారు.

## 102లో డ్రైవర్ పోస్టులకు భర్తీకి చర్యలు

**నెల్లూరు జూన్ 1, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు సిటీతోపాటు, కందుకూరు పరిధిలోని తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ 102 వాహనాల్లో ఖాళీగా ఉన్న డ్రైవర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని 102 వాహనాల జిల్లా మేనేజర్ బి.వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై మినిమం బ్యాడ్జ్, హెవీ డ్రైవింగ్ లైసెన్సు కలిగినవారు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 3వ తేదీ సంబంధిత డాక్యుమెంట్సు తీసుకుని నగరంలోని పెద్దాసుపత్రి ఆవరణలో దిశ పోలీసుస్టేషన్ పక్కనే ఉన్న 108, 104, 102 వాహనాల జిల్లా కార్యాలయంలో ఇంటర్వ్యూలకు రావాలని కోరారు. ఇతర వివరాలకు 9000744043 అను ఫోను నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# ఖరీఫ్ సీజన్‌కి ముందే రైతు భరోసా - పిఎం కిసాన్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్1, ప్రభాతవార్త** రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అతి కీలకమైన పథకం రైతుభరోసా అని, ప్రతి ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చులకు పెట్టుబడి సాయంగా రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం రైతు భరోసా-పిఎం కిసాన్ నగదు అందజేస్తుందని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈ ఏడాది 2,14,636 మంది రైతులకు తొలివిడత రైతు భరోసా-పిఎం కిసాన్ నగదు 118కోట్లు, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో అకాల వర్షాలకు పంట నష్టపోవయిన 1579రైతుల ఇన్పుట్ సబ్సిడీ నగదు రూ.1.85కోట్లు నేరుగా వారి ఖాతాలకు ముఖ్యమంత్రి జమ చేసినట్లు తెలిపారు. వైయస్సార్ రైతుభరోసా ఐదో విడత నిధులు, ఇన్పుట్ సబ్సిడీని కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేయగా నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డులో గల వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ప్రకృతి వైపరిత్యాల వలన పంటనష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఇన్పుట్ సబ్సిడీ కింద నష్టపరిహారం జమ చేస్తుందన్నారు. ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా నేరుగా రైతుల ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేస్తుందని, వ్యవసాయానికి మేలు జరిగేలా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగంలో ముఖ్యమంత్రి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, యంత్రాల ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రైతుభరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. అలాగే వ్యవసాయ పరీక్షల కోసం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. తొలుత వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రాంగణంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖలు ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు, వైయస్సార్ యంత్రసేవ, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రైతుభరోసా నమూనా చెక్కులను రైతులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు, ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఓంఐపిపిడి శ్రీ నివాసులు, ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ, డిడి శివన్నారాయణ, ఏడీలు అనిత, నర్సో జిరావు పాల్గొన్నారు.

## కలువాయి పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**కలువాయి జూన్ 1 ప్రభాతవార్త** కలువాయి పోలీస్‌స్టేషన్‌ను జిల్ల ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి గురువారం ఆఖస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులు దర్యాప్తు చేసి బాదితులకు సరైన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. ఈకార్యక్రమంలో కలువాయి ఎస్ఐ మహేంద్ర, సిబ్బంది ఉన్నారు.

## 5 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ

**నెల్లూరు, జూన్1 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న భోధనా సిబ్బంది పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన ఏడాదిపాటూ భర్తీ చేసేందుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారల ధరఖాస్తులను ఈనెల 5వ తేదీ వరకు స్వీకరించటం జరుగుతుందన్నారు. ఆశక్తి కలిగి మహిళా అభ్యర్థులు ఎపికెజిబివి.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వైబ్‌సైట్ ద్వారా రూ.100 రుసుము చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చని, ఒకే అభ్యర్ధి అనేక పోస్టులకు కూడా ఒకే దరఖాస్తు ద్వారా అప్లై చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ధరఖాస్తు దారులు తమ సెల్ నెంబర్ 9441270099 కు కాల్ చేయ్యాలని కోరారు.

## 4న రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలు

**నెల్లూరు, జూన్1 ప్రభాతవార్త-విద్య** ఈనెల 16నుండి 18వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న 5వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను ఈనెల 4 నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్.కృష్ణారెడ్డి గురువారం ఓ ప్రకటలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు 1-1-2007 నుండి 31-12-2008 మద్య కాలంలో జన్మించిన వారై ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 944152931 నెంబర్‌కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

# పసిబిడ్డల ఆరోగ్యం కోసం ప్రత్యేక దృష్టి సారించాలి



**నెల్లూరు జూన్ 1, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలోని పోషకాహారలోపంతో బాధపడుతున్న పసిబిడ్డల ఆరోగ్యం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని, అందుకు కోసం వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు కలిసి కృషి చేయాలని ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్ సూచించారు. గురువారం స్థానిక సంతపేటలోని జిల్లా వైద్య ఆరోగ్య పరిరక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 10 వరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రతి బిడ్డ బరువును నమోదు చేయాలన్నారు. బరువుకు తగ్గ ఎత్తు ఉన్నారా లేదా పరిశీలించి అందుకు కారణాలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లల జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమశాఖాధికారులను కోరారు. పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి స్క్రీనింగు పరీక్షలు చేయించాలని ఆదేశించారు. దాతల సాయంతో ఫుడ్ బాస్కెట్‌లు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అలాగే జిల్లా ఔషధ నియంత్రణ శాఖ సహకారంతో మల్టీ విటమిన్ సిరఫ్, ఐరన్ వంటి వాటిని పిల్లలకు అందించాలన్నారు.

ఐసీడీఎస్ పీడీ సౌజన్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు అదనపు పౌష్టికాహారాన్ని అందచేయాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని దగ్గర్లోని పీహెచ్‌సీకి మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు. న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్‌లను పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే కోఆర్డినేటర్ సుధీర్, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ వీరకుమార్‌రెడ్డి, డాక్టర్ పీఎల్ దయాకర్, డాక్టర్ హరిశ్చంద్రసతీష్, డాక్టర్ సునీల్, చిన్నపిల్లల డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ ఆమని, డీసీహెచ్‌ఎస్‌ఓ మంజుల, డిప్యూటీ డెమో కనకరత్నం, ఐసీడీఎస్ సీడీపీఓ అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే వెంకటేశ్వరపురంలో మహిళల మృతి



**నెల్లూరు, జూన్1 ప్రభాతవార్త-విద్య** ప్రభుత్వ వైఫల్యం తోనే వెంకటేశ్వరపురం ప్రాంతంలో మహిళలు మృతి చెందటం జరిగిందని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక వెంకటేశ్వరపురంలోని భాదిత కుటుంబాలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆరు నెలల క్రితమే ఈ ప్రాంతంలో ఏర్పాటుచేస్తున్న రక్షణ గోడ నిర్మాణ పనులు తాము పరిశీలించినప్పుడు బధ్రతా ముప్పు ఉందని అధికారులను హెచ్చరించటం జరిగిందన్నారు. ఆ అంశాన్ని అధికారులు పెడచెవిన పెట్టడంతోనే ఇంత విషాదం చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం అప్పుడే స్పందించి నిర్మాణ పనులు జరిగే ప్రాంతంలో రక్షణ వలయాన్ని ఏర్పాటుచేసి ఉన్నా, లేదా నిఘా మనుషులను ఏర్పాటుచేసి ఉన్నా నేడు ఈ బాధితకుటంబాల్లో రోదనలు ఉండేవి కావన్నారు. ప్రభత్వ వైఫల్యం వలన జరిగి మరణాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, వీటిని ప్రభుత్వ హత్యలుగా నమోదు చేయ్యాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు వెంటనే నష్ట పరిహారం అంధించాలన్నారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్షా ్యనికి రెండు నిండు ప్రాణాలు బలి కావటం విషాధకరమన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించటంతోపాటూ వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేవరకు తాము పోరాడతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు షేక్.ఆలియా, శ్రీకాంత్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి తాడేపల్లికి బదిలీ

### కావలి కొత్త కమిషనర్‌గా కిరణ్ నియామకం



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డిని మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేశారు. తిరుపతి ఆడిట్ ఆఫీసులో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కిరణ్‌ను ఒక ఏడాది డిప్యూటేషన్‌పై కావలి మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ఉత్తర్వులు అందాయి.

## వీరు సీఆర్‌పీలే.. కూలీలు కాదు



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** వారంతా ప్రభుత్వ పాఠశాలలో విద్యాప్రమాణాలు మరింత మెరుగు పరచేందుకు కృషి చేస్తున్న సీఆర్‌పీలు. వీరంతా వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ విద్యాప్రమాణాల పెంపుదలకు కృషి చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం జగనన్న విద్యాకానుకల పంపిణీ విషయంలో ప్రతి మండల కేంద్రంలో ఒక గోదామును ఏర్పాటు చేసి దానికి సంబంధించిన బాధ్యతలను ఎంఈవో పర్యవేక్షణలో సీఆర్‌పీలు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఈ గోదాముకు లారీల ద్వారా చ్చే జగనన్న విద్యాకానుకలను గోదాముకు తరలించే విషయంలో ప్రత్యేకంగా కూలీలను ఏర్పాటు చేయకపోవడంతో సంబంధిత పాఠశాలల సీఆర్‌పీలే కూలీలుగా మారి వచ్చిన విద్యాకానులను గోదాముకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రతి గోదాములో కూలీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విఆర్‌పేట రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం



**కలువాయి జూన్ 1 ప్రభాతవార్త** వెంకటరామరాజుపేట రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని చీఫ్ ఇంజనీరి హరినారాయణరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్‌సిపి సీనియర్‌నాయకులు మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాదరంతో కలిసి హరినారాయణరెడ్డి వెంకటరామరాజు పేటలో ఆగివున్న రిజర్వాయర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గతంలో మొదలు పెట్టిన రిజర్వాయర్ పనులు ప్రస్తుతం నిలిపివేయడం జరిగిందని ప్రస్తుతం కొత్త కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి 6 నెలలు పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం కుల్లూరులోని ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని హరినారాయణరెడ్డి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చోడవరంలో చెరువుమట్టి తరలింపు వివాదం



**జలదంకి, జూన్1, ప్రభాతవార్త:** జలదంకి మండలం చోడవరంలో చెరువుమట్టి తరలింపు వివాదం నెల కొంది. అన్ని అనుమతులుపొంది తరలిస్తున్నామని తరలించే వక్తులు చెపుతుండగ దానికి మాఅభ్యంతరం ఏ మాత్రంలేదు అయితే నిర్దారించిన ప్రమాణాలమేరకే మట్టిని తీసుకుపోండి అలాకాకుండా గోరంత అనుమతులుపొంది చెరువును కొల్లగొడతామంటే కుదరదని గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. గురువారం చెరువవద్దకుచరుకున్న రైతన్నలు పరిశీలించారు. మీరు ఏఏవాహనాలుకు పరిమిషన్ తీసుకున్నారు, సమయాలుకూడా ఖచ్చితంగ పాటించండి రాత్రిం బవళ్ళు అంటే కుదరదని తెగేసిచెప్పారు. అంతేకాకుండ సచివాలయ మహిళా పోలీస్‌వి.ఆర్.ఒలకు ఫిర్యాదుకూడా చేశారు. ఇది గ్రామంలో ఉద్రిక్తతలకు దారితీసింది. బయటివ్యక్తులకు గ్రామ నివాసిగ చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగ నకిలీ ఆదార్ కార్డుకూడా సృష్టించి వారిపేరుమీద అనుమతులు తీసుకుంటారా, ఇది ఎంతమాత్రం సరైనచర్యకాదని కొందరు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఇలాంటి స్తితిలో సమస్య జటిలమవుతున్న తరుణంలో సాయంత్రంవేళ గ్రామ వి.ఆర్.ఒ సుకుమార్ చెరువువద్దకు చేరుకొని మట్టిని తరలించే వ్యక్తుతలో అనుమతుల మేరకే పనికానివ్వండి. సమస్య తలెత్తే పనులను పూనుకుంటే ఫిర్యాదుచేస్తామని వారితో తేల్చిచెప్పారు. దీంతో అనుమతులు వున్నాయని చెపుతున్నవారు తరలింపు పనులు నిలుపుదల చేశారు. ట్రాక్టర్లు, జె.సి.బిలు అక్కడనుంచి నిష్క్రమించడం విశేషం. జరిగిన తుంతు పరిశీలించి నవైనాన్ని గూర్చి వి.ఆర్.ఒ తహసిల్‌దార్ పద్మావతికి వివరించామని తెలియజేశాడు.

## మాదిగల భవిష్యత్ కార్యాచరణపై అత్యవసర సమావేశం



**నెల్లూరుటౌన్, జూన్1, ప్రభాతవార్త:** మాదిగలను అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలవేళ ఓటుబ్యాంక్‌గ వాడుకుంటున్నారేతప్ప ఎన్నికల అనంతరం మాదిగలను విశ్మరిస్తున్నారని సీమాంధ్ర ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్తాపక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పందిటి సుబ్బయ్య పేర్కొన్నారు. మాదిగలకు రాజ్యాదికారం దక్కేవరకు తమసుదీర్గ పోరాటం ఆగదని అందుకు ఎస్.సి వర్గీకరణ తప్పనిసరని అన్నారు. మాదిగలభవిషత్ కార్యాచరణపై గురువారం రాత్రి నెల్లూరు నగరంలోని అంబేత్కర్‌భవన ప్రాంగణంలో అత్యవసర సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు పల్లాల శ్రీనివాసులు, సునీత, కుడుముల వెంకటసుబ్బ య్య, బద్దిపూడి వెంకట్రావు, వి.సాల్మాన్, రవి, తదితర నాయకులు పాల్గొన్నారు. నెల్లూరు రూరల్‌నియోజకవర్గ మాదిగల ఆత్మీయసమావేశం త్వరలోనే అంబేత్కర్‌భవనంలో నిర్వహిస్తామని సుబ్బయ్య తెలి పారు. గ్రామ స్తాయినుండి ఈ ఆత్మీయ సమావేశాలు నిర్వహించి మాదిగలను ప్రత్యేకించి రాజకీయ చైతన్యవంతులనుచేసి మండల, డివిజన్, నియోజకవర్గ స్తాయి విస్తృత సమావేశాలు నిర్వహించి తదనంతరం జిల్లాస్తాయి సమావేశం నిర్వహించి మాదిగలందరిని ఒక చోటుకి చేర్పించడం ఈసమావేశం ప్రధాన వుద్దేశ్యమన్నారు.

## పుట్లంపల్లి స్పోర్ట్స్‌స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపికలు

**నెల్లూరు, జూన్1 ప్రభాతవార్త-విద్య** డాక్టర్ వైఎస్ఆర్ కడపజిల్లా పుట్లంపల్లి స్పోర్ట్స్‌స్కూల్‌లో 4,5వ తరగతుల్లో చేరగోరు విద్యార్థులకు మండలస్దాయి నుండి ఎంపికలను నిర్వహిచనున్నామని జిల్లా క్రీడాప్రాదికాసంస్థ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలస్దాయి బాల బాలికలకు ఈ నెల 15నుండి 20వ తేదీ వరకు ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లా స్దాయి బాల బాలికల ఎంపికలను ఈనెల 23,24 తేదీల్లో నగరంలోని స్ధానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. జిల్లాస్దాయి ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ఈనెల 29,39 తేదీల్లో గుంటూరు ఆచార్యనాగార్జున యూనివర్శిటీలో జరిగే రాష్ట్రస్ధాయి ఎంపికల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ ఎంపికైన వారిని 2023-24 విద్యా సంవత్సరానికి స్పోర్ట్స్‌స్కూల్‌లో విద్యార్థులుగా ఎంపిక అవుతారన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనే బాల బాలికలకు ఎత్తు, బరవు, 30మీటర్ల ఫైయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్‌జంప్, షటిల్‌రన్, ఫ్లెక్సిబిలిటి, స్టాండింగ్ వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ పట్, 800 మీటర్ల పరుగు తదితర బాటిల పరీక్షలు నిర్వహిస్తారని, మరిని వివరాలకు తమ కార్యాలయంలో గానీ లేదా 7780590551,9390448732 నెంబర్స్‌కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

## చేజర్ల ఎంపిడిఒ గా కరిముల్లా



**చేజర్ల, జూన్1ప్రభాతవార్త:** చేజర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కరిముల్లా గురువారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరిలో ఎంపిడిఒగా పనిచేస్తున్న కరిముల్లా చేజర్ల ఎంపిడిఒగా బదిలీపై వచ్చారు. ఏడాదిక్రితం చేజర్ల ఎంపిడిఒ గా పనిచేసిన వెంకటశేషయ్య బదిలీ అయిన అనంతరం నాగేంద్ర కుమార్ ఎంపిడిఒగా చేశారు. నెలరోజులకే ఆయన సెలవుపై వెళ్ళడంతో ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.విజయలలిత ఇప్పటివరకు ఇన్‌చార్జ్‌గా కొన సాగారు. గురువారం నుంచి కరిముల్లా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చూడడంతో పాటు ప్రజా ప్రతినిధులను, అధికారులను సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ఘనంగా సుల్తాన్ బిబి గంధ మహోత్సవం





**గుడ్లూరు, జూన్1, ప్రభాతవార్త** మండలంలోని తెట్టు గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీ సుల్తాన్ బిబి అమ్మవారి గంధ మహోత్సవం దర్గా ప్రెఇడెంట్ షేక్. మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. సుల్తాన్‌బీబీ 131వ గంధ మహోత్సవాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి వచ్చిన భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నారు. ముఖ్యంగా దర్గా ప్రెసిడెంట్ ప్రత్యేక దృష్టి అన్ని విధాలుగా వచ్చిన భక్తులకు ఎలాంటి లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. 45డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నప్పటికీ భక్తులు నెల్లూరు జిల్లా నుంచే కాకుండా ప్రకాశంతోపాటు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి కాకుండా ఈ గంధమహోత్సవానికి భక్తులు వచ్చారు. ఈ సందర్భంగా దర్గా ప్రెసిడెంట్ మాట్లాడుతూ సుల్తాన్‌బీబీ గంధ మహోత్సవానికి మరికొందరు భక్తులు ఇతర దేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి భారీస్థాయిలో వచ్చే మిట్ట మధ్యాహ్నం అయినా సర్వే క్యూలో బారులు తీరి ఉండటం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. కందుకూరు డిఎస్పీ రామచంద్ర ఆధ్వర్యంలో కందుకూరు సీఐ వెంకట రావు, గుడ్లూరు సిఐ సుబ్బారావుతోపాటు 10మంది ఎస్సైలు, 150మంది పోలీస్ సిబ్బంది, 40మంది మహిళా పోలీసులతో ఈ గంధ మహోత్సవానికి ప్రత్యేక భద్రతలు తీసుకున్నట్లుగా దర్గా ప్రసిడెంట్ మహబూబ్ భాషా తెలిపారు. వచ్చిన వారికి మంచినీటి సదుపాయం, ఉచిత భోజన వసత్తుగానీ ఎక్కడా ఎలాంటి లోటో లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా తెలిపారు.

## భూసేకరణ రైతులకు పరిహారం అందించడానికి అన్ని చర్యలు చేపట్టాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్1, ప్రభాతవార్త** జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతం చేస్తూ రైతులకు పరిహారం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డికి వివరించారు. గత రెండు రోజుల్లో భూసేకరణ పరిహారం కింద రైతులకు ఐదు కోట్లు చెల్లించామని రాబోయే 10రోజుల్లో పరిహారం చెల్లింపు పూర్తి చేస్తామని కలెక్టర్ సీఎస్‌కు వివరించారు. ఇటీవల ఆర్అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా పర్యటనకు వచ్చి సమీక్ష చేశారని కలెక్టర్ తెలిపారు. అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భూ హక్కు, భూసేకరణ, గృహ నిర్మాణం, లబ్ధిదారులకు రుణాలు, ఎన్ఆర్ఈజీఎస్ పంచాయతీరాజ్, జలజీవన్ మిషన్ తదితర అంశాలపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హౌసింగ్ లేఔట్లు విద్యుత్, తాగునీటి సరఫరాకు కలెక్టర్లు త్వరగా అనుమతులు మంజూరు చేయాలన్నారు. పేదల కోసం నిర్మిస్తున్న 10లక్షల గృహాలు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులతోకూలీలు ఎక్కువగా పాల్గొనేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి దిశచట్టం కమిటీ సమావేశాలు త్వరగా నిర్వహించాలన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రతి గిరిజన కుటుంబానికి అందించడమే లక్ష్యం



**నెల్లూరు కార్పొరేషన్, జూన్1, ప్రభాతవార్త** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గిరిజన కుటుంబానికి అందించడమే లక్ష్యంగా జిల్లాలోని గిరిజనులకు ఐదురకాల గుర్తింపు కార్డులు తప్పనిసరిగా అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఐటీబీఏ అధికారులను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో ఐటీడీఎ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి ఒక్క గిరిజనుడికి ఆధార్‌కార్డు, రైస్‌కార్డు, ఓట ర్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఉపాధిహామీ కార్డు తప్పనిసరిగా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి ఎవరెవరికి ఏ కార్డులు లేవో గుర్తించి వారికి అందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు అందించడమే లక్ష్యంగా గుర్తింపు కార్డులను త్వరితగతిన ప్రతి గిరిజన కుటుంబానికి అందించేందుకు ప్రత్యే క దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. తొలుత ఐటీడీఎ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రాజెక్టు అధికారి మందా రాణి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ మందారాణి, ఈఈ వసంత, ఐటిడిఎ అధికారులు పరిమళ, శ్రీనివాసులు, కలీం పాల్గొన్నారు.

## సంగం వాటర్ ట్రిట్మెంట్ ప్లాంట్ పరిశీలించిన కమిషనర్, అసిస్టెంట్ కలెక్టర్



నెల్లూరు **జూన్1, ప్రభాతవార్త** నెల్లూరు నగర వ్యాప్తంగా మంచినీటి సరఫరా చేస్తున్న సంగం మండలం మహమ్మదాపురం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ , అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనకట్ట మీద నిర్మించిన ఇండెకవెల్ ,కొండమీద నిర్మించిన 122ఎమ్.ఎల్.డి సామర్థ్యం గల ట్రీట్మెంట్ ప్లాంట్ ,క్లియర్ వాటర్ సంప్, పంప్ హౌస్ తదితర నిర్మా ణాలను వివిధ విభాగాల పనితీరును కమిషన ర్, అసిస్టెంట్ కలెక్టర్‌కు వివరించారు. వేసవి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని నగరంలో నీటి సరఫరాకు ఎ లాంటి అంతరాయం తలెత్తకుండా జాగ్రత్తలు తీసు కోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ విభాగం ఈఈ.అలీ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈ సంజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్దంగా పూజలు



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం సాయినాథునికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రాత:కాల మునే అభిషేక పూజలను సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభ యకర్తలుగా రామ్‌ప్రతాప్-సుదీప్తి కుటుంబ స భ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మం దిర వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ధర్మకర్త పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి , భక్తులు ఉన్నారు.

## బోగోలు మండల బిజెపి అధ్యక్షుడుగా నూకసాని శ్రీనివాసులు

**బిట్రగుంట, జూన్ 1 ప్రభాతవార్త** బోగోలు మండల బిజెపి నూతన అధ్యక్షులుగా నూకసాని శ్రీనివాసులను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల మండల పార్టీ అధ్యక్షుడుగా వుంటున్న పసుపులేటి వెంకటేశ్వర్లు ఆ పార్టీకి రాజీనామా చేయడంతో జిల్లా బిజెపి అధ్యక్షుడు భరతకుమార్ యాదవ్ మండల నేతలతో చర్చించి నూకసాని శ్రీనివాసులను అధ్యక్షుడుగా నియమించారు.

## సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డికి ఘన సన్మానం



**సంగం జూన్ 1 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో వాలింటర్లు, సచివాలయ సిబ్బంది ఫ్రెండ్లీ సర్పంచ్ ఆనంప్రసాద్‌రెడ్డి అంటు ప్రశంసిస్తు ఆయనను ఘనంగా సన్మానించారు. ధాంక్యు సర్పంచ్ అనే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈసందర్భంగా వాలింటర్లు మాట్లాడుతు మాకు ఎంతో మార్గదర్శకంగా ఉంటు తెలియని విషయాలు తెలియజేస్తు మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న యువ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి అని వారు కొనియాడారు. ఈ సందర్బంగా ఆయనకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వాలింటర్లు పంచాయితీ సెక్రటరీలు శైలజ, అరుణ, వెల్ఫేర్ అసిస్టెంట్ శరత్, డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ, ఆరీప్, ఏఎన్ఎం రమా, అగ్రికల్చర్ అధికారిణి లావణ్య, విఆర్‌ఒ శ్రీనివాసులు, వాలింటర్లు శరణ్‌బాబు తదితరులు పాల్గోన్నారు.

## చికిత్స పొందుతున్న రోగికి పెన్షన్ అందజేసిన వాలంటీర్లు



**బిట్రగుంట, జూన్ 1 ప్రభాతవార్త** బోగోలు మండలం నా గులవరం పంచాయతీకి చెందిన మేలంగి చిననర్సమ్మ తీవ్ర అనారోగ్యంతో నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆ గ్రామానికి చెందిన వాలంటీర్లు గంధం లహరి, బత్తుల దీపికలు వెళ్లి గురువారం బాధితురాలికి సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. దీంతో గ్రామస్తులతో పాటు సచివాలయ, మండల అధికారులు వాలంటీర్లను అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యంపై అవగాహన



**కావలి రూరల్, జూన్ 1 ప్రభాతవార్త** కావలి పట్టణం సంకులవారితోటలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యంపై అవగాహన, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గర్బవతుల, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ రక్తహీనత లేకుండా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. క్రమం తప్పకుండా డాక్టర్ల వద్ద వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డైరెక్టర్ తాతిరెడ్డి మాట్లాడుతూ ఈ వేసవిలో వడదెబ్బతగలకుండా ముఖ్యంగా వృద్దులు, చిన్న పిల్లలు, గర్బవతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో తిరగక పోవడం మంచిదన్నారు. అవసరమైతే గొడుగులు, టోపీలు ఉపయోగించుకోవాలన్నారు. మంచినీటిని దగ్గర వుంచుకుని ఎక్కువుగా తాగాలన్నారు. దీంతో పాటు మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ లింగ వివక్షత వుండరాదని అవగాహన కల్పించారు. అనంతరం ఐరన్, పాలిక్ సిరప్‌లు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సుప్రియ, అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణి, పద్మావతి, గర్బవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## స్పందనలో అధికారులు తప్పక పాల్గొనాలి

**అల్లూరు, జూన్ 1 ప్రభాతవార్త** అల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులందరూ తప్పకుండా పాల్గొనాలని తహశీల్దార్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 5వ తేది నుండి ప్రతి సోమవారం జరుగు స్పందన కార్యక్రమంలో ఉదయం 10.30 గంటల నుండి 1.30 గంటల వరకు మండల స్థాయి అధికారులు అందుబాటులో వుండాలని తెలిపారు.

## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక జాగ్రత్తలు



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆయన ఆకస్మికంగా సీడీపీవో జ్యోతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రానికి వచ్చే ప్రతి చిన్నారి వయస్సు ఆధారంగా బరువు, ఎత్తు తప్పక పరిశీలించి బరువులో ఏమైనా తేడాలు ఉంటే అటువంటి వారిని గురినతంచి వారికి బలవర్తకమైన పౌష్టికాహారం అందించేలా తగు చొకవ తీసుకోవాలన్నారు. కేంద్రానికి వచ్చే చిన్నారుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా వారికి ఈ స్థాయి నుంచి ఆట , పాటలతో కూడిన విద్యను అందించేలా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి సంబంధించిన ఎత్తు , బరువును ఆన్‌లైన్‌లో చేర్చేలా చర్యలు చేపట్టారు. ఏపీఎం వెంకటస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, గ్రామ సచివాయ కార్యదర్శి చందన, మహిళా పోలీస్ మంజుల, వార్డు సభ్యురాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, సుమతి, నాగమ్మ, తదితరులు ఉన్నారు.

## జగనన్న విద్యాకానుక పరిశీలన



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక ఏర్పాటు చేసిన గోదామును గురువారం మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన ఈ విద్యాకానుకలను తరగతి వారీగా ఏరానపటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ విద్యాకానుకలు పాఠశాలల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, జిల్లా అధికారుల ఆదేశాలతో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు ఉన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త** : మండలంలోని అన్ని సచివాలయాల్లో స్పందనలొ వచ్చే అర్జీలకు తగు పరిష్కారం చూపేలా సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరులోని గ్రామ సచివాలయం-1ని గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించి ఎవరికి కేటాయించిన విధులు బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అర్హత కలిగిన వారందరికీ అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ పారదర్శకంగా చేపట్టాలని ఈ సందర్బంగా ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్‌నాయుడు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## పుస్తక పఠనం వలన అనేక ఉపయోగాలు




**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త** : ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని చిన్నారులకు గురువారం పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాలే పట్టుకొమ్మలని సూచించారు. ఒక మంచి పుస్తకం వలన అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. ఈ గ్రంథాలయంలో మహనీయులకు సంబంధించిన అనేక గ్రంథాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా అవగాహన చేసుకుని అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి విద్యార్థులకు చదవడం, రాయడంపై అవగాహన కల్పించారు.

## గృహ నిర్మాణాల విషయంలో అలసత్వం వద్దు



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాల విషయంలో అలసత్వం లేకుండా వేగవంతం చేసేలా వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన మండలంలోని అన్ని సచివాలయాల్లో ఉన్న గృహ నిర్మాణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూవారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసేలా తగుచొరవ తీసుకోవాలన్నారు. లబ్దిదారుల్లో మరింత అవగాహన పెంచి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. పొదుపు గ్రూపుల్లో సభ్యులురాలిగా ఉండి, అటువంటి వారికి రుణాలు అందించేలా వీవోఏలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో వెలుగు ఏపీఎం వెంకటస్వామి ఉన్నారు.

## వెంగారెడ్డిపాళెం వాలింటర్లకు ఘన సన్మానం



**సంగం జూన్ 1 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ సచివాలయంలో వాలింటర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి వాలింటర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలింటరీ వ్యవస్ద అద్బుతమైనదని అన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి వాలింటరీ వ్యవస్ద ప్రవేశపెట్టలేదని అన్నారు. కరోనా సమయంలో సైనికులు లాగా ప్రాణాలకు తెగించి పోరాటం చేసిన వారు వాలింటర్లు అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారికి మంచి భవిష్యత్తు ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సహకారంతో మండలంలో వాలింటర్లు అద్బుతంగా పనిచేస్తున్నారని ఆయన కితాబిచ్చారు. ఈకార్యక్రమంలో వాలింటర్లు పంచాయితీ సెక్రటరీలు శైలజ, అరుణ, వెల్ఫేర్ అసిస్టెంట్ శరత్, డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ, ఆరీప్, ఏఎన్ఎం రమా, అగ్రికల్చర్ అధికారిణి లావణ్య, విఆర్‌ఒ శ్రీనివాసులు, వాలింటర్లు శరణ్‌బాబు పాల్గోన్నారు.

## ఈనెల 5నుడి కలిగిరిలో ' స్పందన' కార్యక్రమం

**కలిగిరి, జూన్ 1, ప్రభాతవార్త;** ఈనెల 5వ తేదీ నుండి కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో ప్రతి సోమవారం 'స్పందన'కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనికలిగిరి యంపిడిఓ కళాదరరావు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతిసోమవారం యంపిడిఓ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరుగుతుందని ప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకొని తమకున్న సమస్యల్ని సత్వరం పరిష్కరించుకోవాలని యంపిడిఓ తెలియజేశారు.

## పోలంరెడ్డి వెంకురెడ్డి ఉత్తరక్రియల్లో పాల్గొన్న మాలేపాటి



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తండ్రి వెంకురెడ్డి ఉత్తరక్రియల్లో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. వెంకురెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాలేపాటితో పాటు టిడిపి నేతలు పాల్గొని నివాళులర్పించారు.

## కొత్తదంపతులను ఆశీర్వదించిన బొల్లినేని

**కలిగిరి, జూన్1, ప్రభాతవార్త;** ఉదయగిరి మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు గురువారం కలిగిరిలోని మాజీ సర్పంచి షేక్ జిలానీ భాషాకుటుంబాన్ని కలుసుకున్నారు. జిలానీ కుమారునికి ఇటీవల కాలంలో వివాహం జరిగింది. ఈకార్యక్రమానికి అనుకోని కారణాలతో హాజరుకాలేక పోయిన



బొల్లినేని గురువారం జిలానీ ఇంటికి వెళ్లి కుటుంబ సబ్యులను కలుసుకొని మవారితో కొతసేపు గడిపారు. అనంతరం నూతన వదూవరులను ఆశీర్వదించారు. బొల్లినేని వెంకట వెంకట రామారావు వెంట మండల పార్టీ అధ్య క్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, క్లష్టర్ ఇన్చార్జీలు చీమల తాతయ్య, పివి సుబ్బారావు, క్లష్టర్ ఇన్‌చార్జీ కల్లూరి చంద్ర మౌళి తదితరులు ఉన్నారు.

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-1 బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన లోగిట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది శ్రీమతి ఉమ్మడి ... భర్త ... బాలరాజు, పెండెం వారి వీధి, ఫత్తేఖాన్‌పేట, నెల్లూరుసిటీ గారికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తులను రిజిస్టరు తనఖా చేయించుకొని ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తులపై ఎవరికైనను ఎటువంటి జప్తులు, ఛార్జీలు క్లయిమ్‌లు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.
**A-SCHEDULE**
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన నెల్లూరు బిట్-1 సి.ఎ.యస్.నెం.498/1కు ప్రస్తుతం నెల్లూరు నగరం వార్డు నెం.23కు, ఫత్తేఖాన్‌పేటలో చేరిన పెండెంవారి వీధిలోని డోరు నెం.220, 221, 222కు, అసెస్‌మెంటు నెం. 1031030778, 1031030781, 1031030786కు గల పనులగొట్టబడిన యింటికి సంబంధించి 100 అంకణములు స్థలములో మాకు హక్కు కలిగిన స్థలములో 32 1/2 అంకణములు లేక 260 చ.గ.లు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: చలపతి గారి యిల్లు కొంతవరకు, కొడవలూరు ప్రభాకర్, నర్రెపల్లి జయమ్మ గార్ల యిల్లు, దక్షిణం: కొడవలూరు ప్రభాకర్ గారి యిల్లు కొంత, పెండెం వారి వీధి కొంత, ఉమ్మడి దారి కొంత, పడమర: రాధిక రెసిడెన్సి అను పేరుగల బిల్డింగ్ కొంత, కొంత వరకు ఉమ్మడి దారి, ఉత్తరం: దిల్‌షాన్ అపార్ట్‌మెంట్ కొంత, కొంతవరకు మా తాలూకు స్థలం. యీ హద్దులలోని 32 1/2 అంకణములు లేక 260 చ.గ.లు స్థలములో మీకు విక్రయించిన సమిష్టిన 5 అంకణములు లేక 40 చ.గ.లు అవిభక్త స్థలమున్ను, యిందుకు సంబంధించిన మామూలు రాకపోకలు వగైరా యావత్తు యీజిమెంటు హక్కులతోటిన్ని.
**B-SCHEDULE**
పై కనుబరచిన ఏ-షెడ్యూలు దాఖలా మొత్తం స్థలంలో నిర్మించివున్న " RADHIKA RESIDENCY-II" అను పేరు గల మిద్దె కట్టుబడిలో మీకు విక్రయించిన థర్డ్‌ఫ్లోర్‌లో దక్షిణపు వైపున గల ఫ్లాట్ నెం.A4కు, డోరు నెం.23/220/A4కు, అసెస్‌మెంట్ నెం.1031132267కుగా గల డబుల్ బెడ్‌రూము కామన్ ఏరియాతోటి కలిపి విస్తీర్ణం 900 చ.అ.లు గల ఆర్.సి.సి.మిద్దె కట్టుబడి వగైరాలకు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్పేస్. యీ హద్దులలోని 900 చ.అ.లు విస్తీర్ణం గల ఆర్.సి.సి. మిద్దె కట్టుబడిన్ని, యీ బిల్డింగ్‌కు సంబంధించిన ఉమ్మడి దారులు, ఉమ్మడి సెప్టిక్ ట్యాంక్, ఉమ్మడి ఓవర్ హెడ్‌ట్యాంక్, ఉమ్మడి పైపులైన్లు, ఉమ్మడి మెట్లు, ఉమ్మడి లిఫ్ట్, ఉమ్మడి డ్రైనేజ్ వగైరాలలో సమిష్టిన హక్కులతోటిన్ని, యిందుకు సంబంధించిన మామూలు రాకపోకలు వగైరా యావత్తు యీజిమెంటు హక్కులతోటి.
**Perepi Venugopal,** B.Com., B.L.,
Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

## బిజ్జంపల్లిలో కాకర్ల వైద్యశిబిరం




**ఉదయగిరి జూన్ 1 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బిజ్జంపల్లి హైస్కూల్ వద్ద కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహించబడుతున్న సంజీవిని ఆరోగ్య రదం గ్రామస్తులకు ఉచిత వైద్యసేవలు అందించింది. ఉచిత వైద్య సేవలకోసం బారీగా తరలివచ్చిన గ్రామస్తులకు కంటి సమస్యలు వివిధ ఆరోగ్య సమస్యలను డాక్టర్లు పరిశీలించి తగిన చికిత్సను అందించి ఉచిత మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కాకు విజయ ఎంపిటిసి, కాకు వెంకటయ్య, వీర్ల శంకర్, రమణయ్య, రామిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి కార్యకర్తకు బొల్లినేని ఆర్థికసాయం



**వింజమూరు ,జూన్1ప్రభాతవార్త:** వింజమూరులోని బిసికాలనీకి చెందిన టిడిపి కార్యకర్త కుండా నారాయణ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. నారాయణ ఆరోగ్యపరిస్థితిపై స్థానిక పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించిన ఆయన గురువారం వింజమూరులోని నారాయణ నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలను అందించారు. సక్రమంగా చికిత్స చేయించుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ కుటుంబానికి పార్టీ తరపున సహాయసహకారాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా తాము వెన్నుదన్నుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి , మాజీ పట్టణ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసులునాయుడు, ఏరియా యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, బిసి సంఘం సంక్షేమ నీత నీలం పెరుమాళ్ళు, కలిగిరి మండల టిడిపి నేతలు పేరిచర్ల వెంకటసుబ్బారావ్, చీమల తాతయ్య ,పూసాల వెంగపనాయుడు, వరప్రసాద్, వేణు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్దులకు అభినందన సభ




**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రథమస్థాయిలో నిలిచిన పదోతరగతి విద్యార్దులను గురువారం బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అపస్ ఆద్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వ హిం చా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా అద్యక్షులు కె రాజగోపాలాచారి మాట్లాడుతు విద్యా ర్దులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఇప్పటి నుండే బాటలు వేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో భా గంగా విద్యార్దులందరిని సత్కరించారు.

ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం సుజాత, పి.వి రత్నం, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, ఆపస్ నాయకులు చంద్రమౌళి, మణికంఠచారి, సురేంద్ర య్య, మల్లికార్జున, రవి, నారాయణ, హజరత్ తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## సచివాలయాలు తనిఖీ



**బిట్రగుంట, జూన్ 1 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట 1, అల్లిమడుగు సచివాలయాలను గురువారం కావలి ఆర్డీవో శీనానాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాలకు సంబంధించిన వివిధ శాఖల కార్యదర్శుల పనితీరుపై ఆయన ఆరా తీయడంతో పాటు వారి విధులను గురించి ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అందరికి అందేలా చూడాలని ఆయన ఆదేశించారు. పాలనాపరమైన పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల తహాశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**మర్రిపాడు ,జూన్1ప్రభాతవార్త:** మండలంలోని కదిరినేని పల్లికి చెందిన షేక్ షఫజవుల్లా కుమార్తె వివాహానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మండలంలో చిన్నమాచనూరు సర్పంచ్‌కటకం నర్శింహారావు తమ్ముడి వివాహం ఇటీవల జరగడంతో వధూవరులు లక్ష్మణ్, నాగదుర్గలను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని చిన్న మాచనూరు పంచాయతీ వైసిపి నాయకులు ఆకుల నర్శింహారెడ్డి మరదలు ఆకుల రమాదేవి ఇటీవల పిడుగు పాటుకు గురై మృతిచెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి మృతిగల కారణాలను తెలుసుకున్నారు. వారికి ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన పరిహారం అందేలా చూస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట, జూన్ 1 ప్రభాతవార్త** బోగోలు మండలం బిట్రగుంట పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ పొడమేకల మాల్యాద్రిని గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల పొడమేకల మాల్యాద్రి తీవ్ర అస్వస్థతకు గురై గుండెకు శస్త్ర చికిత్స చేసుకోవడంతో ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం దేవస్థానంలో పులి ప్రసన్న వెంకటేష్, సుస్మిత వివాహ సందర్భంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ నేతలు కర్తం సురేంద్రరెడ్డి, కావలి పట్టణ నేతలు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డియంకు గ్రామీణ ప్రజల స్పందన

**కావలి, జూన్ 1 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపోలో గురువారం డయల్ యువర్ డియం నిర్వహించిన కార్యక్రమానికి గ్రామీణ ప్రాంత ప్రజల స్పందన లభించిందని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు, సమస్యలు తెలియజేశారని వాటిని పరిష్కరిసామన్నారు. ఎక్కువుగా నూతన రూట్లలో బస్సు సౌకర్యం కొరకు వినతులు వచ్చాయన్నారు. బిట్రగుంట నుండి నెల్లూరుకు, కరేడు నుంచి నెల్లూరుకు, కావలి నుండి నందిపాడు మీదుగా కడపకు, గుండెమడుగుల నుండి బద్వేల్, కావలి నుండి వింజమూరు, చాకలికొండ మీదుగా పామూరుకు కొత్త బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారన్నారు. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని డియం హామీ ఇచ్చారు. నాన్‌స్టాప్ బస్సుకు కప్పరాళ్ళతిప్పలో స్టాపింగ్ ఇవ్వాలని కోరారన్నారు. అయితే ఇప్పటికే 12 బస్సులకు తిప్ప స్టేజ్‌లో స్టాపింగ్ ఇచ్చినందున నాన్‌స్టాప్ బస్సును ఆపలేమన్నారు. కొండబిట్రగుంటకు ప్రతి శనివారం బస్సు నడపాలని భక్తులు కోరారన్నారు. గత అనుభవం ప్రకారం ఈ సర్వీసుకు ఆదాయం చాలా తక్కువ వచ్చిందన్నారు. అందుచేత భక్తుల ఆదరణ వుంటే బస్సు నడిపేందుకు తాము సిద్ధమని డియం శ్రీనివాసులు తెలిపారు. డయల్ యువర్ డియం కార్యక్రమానికి ప్రయాణికుల స్పందన పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కావలి అవినీతి అధికారులపై నిఘా

**కావలి, జూన్ 1 ప్రభాతవార్త** దాదాపు నాలుగేళ్ల పాటు నిద్రావస్థలో వున్న ఏసిబి అధికారులు ఇటీవల వున్న పళంగా అవినీతి అధికారులను పట్టుకునేందుకు దూకుడు పెంచారు. ఈ శాఖకు ఇన్‌చార్జ్‌గా కొత్త అధికారి బాధ్యతలు చేపట్టడంతో ఏసిబి అధికారుల్లో కదలిక మొదలైంది. ఇటీవల కందుకూరు, కావలి, తడ తదితర ప్రాంతాల్లో ఏసిబి అధికారులు దాడులు చేసి అవినీతి అధికారుల భరతం పట్టారు. కావలి పట్టణం నుంచి వివిధ శాఖల్లో పనిచేస్తున్న కొంతమంది అధికారుల అవినీతిపై ఏసిబి అధికారులు నిఘాను ముమ్మరం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్, పోలీస్ శాఖల్లోని కొంతమంది అధికారుల జాబితాను ఏసిబి సేకరించినట్లు సమాచారం. సివిల్ సప్లయిస్ శాఖలో కొంతమంది ఉద్యోగులపై కూడా అవినీతి ఫిర్యాదులు ఏసిబికి అందాయని తెలుస్తుంది. దీంతో ఏసిబి అధికారులు అవినీతి అధికారుల భరతం పట్టి మంచి మార్కులు కొట్టేయాలన్న పోటీలో ఆ శాఖలోని అధికారులు నిఘా పెంచినట్లు తెలుస్తోంది. ఈ అవినీతి అధికారుల బినామీ ఆస్తుల వివరాలను సేకరిస్తున్నట్లు కూడా తెలుస్తోంది.

## రైతుబాంధవుడిగా జగనన్న

**అనంతసాగరం ,జూన్1ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి వారి వ్యవసాయానికి ముందస్తు ఖర్చుల కింద గురువారం రైతు భరోసా నగదును వారి ఖాతాల్లో జమచేసి రైతు బాధవుడిగా మరోమారు నిరూ పిం చుకున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురు వారం అనంతసాగరం మండలం రేవూరు సచివలయ పరిధిలోని ఇస్కపల్లి, శంకర్ నగరం గ్రామాల్లో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు ముఖ్యమంత్రి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందేశారు. ప్రతిపక్షాలు మెచ్చేలా , దేశమంతా తిరిగి చూసేలా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రజలంతా మరో మారు ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ, మండల సచివాలయ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, వైసిపి నాయకులు పాలా రవికుమార్‌రెడ్డి, అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.






## మలేరియాపై అవగాహన తప్పనిసరి

**నెల్లూరు జూన్ 1, ప్రభాతవార్త-వైద్యం** మలేరియా వ్యాధిపై తప్పనిసరిగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగుండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి. వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మలేరియా మాసోత్సవం సందర్భంగా గురువారం డీఎంహెచ్‌ఓ కార్యాలయం నుండి గుప్తాపార్కు సెంటరు వరకు ర్యాలీ నిర్వ హించారు. అనంతరం డీఎంహెచ్‌ఓ వెంటకప్రసాద్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్క రు కృషి చేసి, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించుట ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్ట వచ్చున్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు దోమకాటుకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. దోమల నుండి రక్షణ కోసం దోమతెరలు, కిటికీలకు మెష్‌లు అమర్చుకోవాలన్నారు. కనీ సం వారానికి రెండుసార్లైనా పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఫ్రైడే డ్రైడేగా పాటిస్తూ దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. మలేరియా వ్యాధి నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ.హుస్సేనమ్మ, డాక్టర్ సుధీర్‌కుమార్, ఆర్బీకేఎస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రమోద్, బి.శ్రీనివాసరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే రాష్ట్ర సౌభాగ్యం



**మర్రిపాడు, జూన్1ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక రైతు క్షేమంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నమ్మి వారిని అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారని రైతు పక్షపాతి మన జగనన్న అని ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం 5వ విడత రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి జమచేస్తున్న తరుణంలో ఆయన నియోజకవర్గ రైతుల తర పున సిఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక రైతన్నలకు సాగు ఖర్చుల కింద ప్రతి ఏటా 13,500 రైతు భరోసా అందజేస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనార్టీ కౌలు రైతులకు అటవీ భూములు సాగుచేస్తున్న రైతులకు కూడా రైతు భరోసా వర్తింపచేస్తున్నారన్నారు. ఇప్ప టి వరకు 2.11లక్షల రైతు కుటుంబాలకు 1093కోట్ల నగదు జమచేశారన్నారు. నెల్లూరు జిల్లాలో 2023లో మొదటి విడతగా 21,463రైతు కుటుంబాలకు 118లక్షల రూపా యలు నిధులు మంజూరు చేస్తున్నట్లు వివ రించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 37,319రైతు కుటుంబాలకు 2052.55 లక్షలు లబ్ధి చేకూరను న్నట్లు వివరించారు. నియోజకవర్గంలోని మర్రిపాడు మండలానికి సంబంధించి 7560 మంది రైతు కుటుం బాలకు 415.60లక్షలు, సంగం మండలం 4185 మందికి 230.18లక్షలు, ఆత్మకూరు మండలానికి 7013 మంది రైతులకు 382.58 లక్షల వంతున రైతు భరోసా నగదు తొలి విడత వారి ఖాతాల్లో జమ అవుతుం దన్నారు. 2023మార్చి , ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలు,, వడగాలులతో పం ట నష్టపోయిన రైతులకు జిల్లా వ్యాప్తంగా 1150.08హెక్టార్లలో 1456మంది రైతులకు 163.45 లక్షలు వారి బ్యాంకు ఖా తాల్లో జమచేశారన్నారు. ఏఎస్‌పేట మండలానికి చెందిన 202 మంది రైతన్నలకు 183.65 హెక్టార్లలో పంట నష్టం జరిగితే పంట నష్టపరిహారం కింద 26.94లక్షలు, ఆత్మకూరు మండలానికి 30మంది రైతు లకు 13.76హెక్టార్లలో పంట నష్టం జరిగితే 2.06లక్షల పంట నష్టపరిహారం అందజేస్తున్నారన్నారు. ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోపే రైతుల ఖాతాల్లో జమచేసి తమది రైతు ప్రభుత్వమని వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు.

## లక్ష్మీనర్శింహస్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**అనంతసాగరం,జూన్1ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడులో నూతనంగానిర్మించిన శ్రీలక్ష్మీనర్శిం హస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన కళ్యాణోత్సవంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి , జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి లు పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన శాసనభ్యులు మేకపాటి విక్రమ్‌ఱెడ్డికి, జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డికి ఆలయ ధర్మకర్తలు ఊరిబిండి ప్రభా కర్‌రెడ్డి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భం గా ఆల యంలోని దేవదేవేరులను దర్శించుకున్న ఎ మ్మెల్యే విక్రమ్‌రెడ్డి, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంభాభిషేకం పూజలు నిర్వహించారు. జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకట సుబ్బారెడ్డి , నాయకులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల అభిమానం మరువలేనిది

**ఉదయగిరి జూన్ 1 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఆర్యవైశ్యులు నూతనంగా నేర్మించిన రామలయ శిలా ప్రతిష్ట మహోత్సవ కార్య క్రమంలో మాజీ శాస నసభ్యులు బొల్లినేని వెంకటరామారావు పాల్గొన్నారు. బొల్లినేని ఆర్యవైశ్యులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్యవైశ్యులతో నాకు చిన్ననాటి నుండి మంచి అనుబంధం ఉందని అన్నారు. వారునాపై చూపే అభిమానం ఆదరణ మరువలేనిదని అన్నారు.రామాలయాన్ని ఎంతో సుందరంగా నేర్మించారని రాములవారి చరిత్రను ఆదర్శంగా తీసుకొని ప్రజలు జీవనం సాగించాలని కోరారు.రాముడు పరిపాలన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అన్నారు.నేటి పాలకులు రామపాలన మరిచి రాక్షసపాలన సాగిస్తున్నారని ఎద్దెవ చేశారు .చివరకు రాక్షస పాలన అంతమై రామపాలన సాగుతుందని అన్నా రు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్య క్షులు చింతనబోయిన బయ్యన్న,నల్లిపోగు రాజా,నల్లి పోగు నరసింహులు, ఓబుల్‌రెడ్డి,బొజ్జా నరసింహులు, ఉదయగిరి టిడిపి మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గ భవాని ఆలయానికి పసుపులేటి 25 లక్షలు అందజేత

**కావలి రూరల్, జూన్ 1 ప్రభాతవార్త** కా వలి పట్టణంలోని వడ్డిపాళెంలో వెల సివున్న శ్రీ కనకదుర్గ భవాని ఆలయాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి సు ధాకర్ సతీమణి సుగుణమ్మ సందర్శిం చారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సాదారంగా ఆహ్వానించి ఆలయంలో ఆ మె చేత ప్రత్యేక పూజలు నిర్వహిం చా రు. ఆలయ అభివృద్ధి కోసం 25 లక్షల రూపాయలను పసుపులేటి సుగుణమ్మ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి సుధాకర్,సుగుణమ్మ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.కనకదుర్గా భవానీ ఆశీస్సులు ఈ దంపతులకు ఎల్లవేళలా వుండాలని తెలిపారు. ఆమె వెంట ఆలయ కమిటీ అధ్యక్షులు గుంజి ప్రసన్నకుమార్‌రాజు, పల్లపు మోహన్, గుంజి అహ్మద్, తన్నీరు భాస్కర్, పల్లపు కళ్యాణ్, పల్లపు వెంకటేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం పసుపులేటి సుగుణమ్మను ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.



## ప్రశస్ట్ యాప్ లో సిడబ్ల్యూఎస్ఎన్ వివరాలు నమోదు చేయాలి

**నెల్లూరు,జూన్1 ప్రభాతవార్త-విద్య** జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు నమోదు కాబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు ప్రశస్ట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సిడబ్ల్యూఎస్ఎన్ వివరాలను తప్పకుండా నమెదు చేయ్యాలని జిల్లా ఐఈ కోఆర్డినేటర్ ఎస్.ధనమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతు ప్రత్యేకఅవసరాలు గల 21వైకల్యాలలను ప్రస్తావిస్తూ ప్రశస్ట్ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం ద్వారా రూపొందించటం జరిగిందన్నారు. ఈ యాప్‌లో పార్ట్-ఎలో తరగతి ఉపాధ్యాయులు 63 ప్రశ్నల ద్వార విద్యార్థుల ప్రవర్తన ఆధారంగా గుర్తించాలన్నారు. అలాగే పార్ట్-బిలో మరిన్ని భిన్న ప్రవర్తన గల విద్యార్థులను ప్రత్యేక ఎడ్యుకేటర్లు, మరియు ఐఈఆర్‌పిలు గుర్తించాలని కోరారు. ఇలా గుర్తించిన వారి జాబితాను ప్రశస్ట్ యాప్ లో నమెదు చేయ్యాలన్నారు. జిల్లాలోని భవితా కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు గల కందరాల కదలికలు లేని,బుద్ధి మాంద్యం కలిగిన పిల్లలు, కేంద్రానికి రాలేక ఇంటి వద్దనే ఉండే హెచ్‌బిఈ పిల్లలకు ఐఈఆర్‌పిలు మరియు ఫిజియో దెరఫిస్టులు వారివారి ఇంటి వద్దకే వెళ్లి బాదిత చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికోసం సేవలు అందించటం జరుగుతుందనితెలిపారు. మరిన్నివివరాలకు 8639676371 కు కాల్ చేయ్యాలని ఆమె కోరారు.